సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 బుధవారం 18 నవంబర్ 2026

తెలంగాణ రాజధానిలో.... సినీ హీరో శ్రీకాంత్ తో రాయల మురళి.

అనంతపురం నవంబర్ 17 సీమ వార్త



హైదరాబాదులో ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాయల్ మురళి కలిసి ఈనెల 21వ తారీకున ఇరుముడి కట్టుకొని శబరిమలైకి బయలుదేరుతున్న సందర్భంగా స్వామికి పూలమాల వేసి శబరిమల యాత్ర దిగ్విజయంగా జరగాలని ఆ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకొని ఆయన ఇంట్లో కూర్చుని కాసేపు మాట్లాడడం జరిగింది.

తెల్లవారున గురుకులంలో కలకలం..!!

గుమ్మగట్ట కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు కడుపునొప్పి, వాంతులు.

తక్షణ వైద్య సేవలు అందజేత.

ఆసుపత్రిలోవిద్యార్థులను పరామర్శించిన రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు.



అనంతపురం, నవంబర్17: సీమ వార్త.

-అనంతపురం జిల్లా గుమ్మగట్ట కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం లో మంగళవారం తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో కొంతమంది విద్యార్థినులు కడుపునొప్పి, వాంతులతో అస్వస్థతకు గురయ్యారు.ఈ పాఠశాలలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 279 మంది విద్యార్థినులు ఉండగా, ఈరోజు 263 మంది హాజరయ్యారు. వీరిలో సుమారు 40 మంది విద్యార్థినులు కడుపునొప్పి, వాంతులతో అస్వస్థతకు గురైనట్లు సమాచారం అందింది.సమాచారం అందిన వెంటనే గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తెలియజేయగా, ఇద్దరు వైద్యులు, ఆరుగురు సహాయక సిబ్బందితో కూడిన వైద్య బృందం వెంటనే పాఠశాలకు చేరుకుని వైద్య సేవలు అందించారు. వీరిలో 10 మంది విద్యార్థినులను మెరుగైన వైద్య చికిత్సలో భాగంగా ఐవీ ఫ్లూయిడ్స్ - అందించేందుకు గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మిగిలిన అస్వస్థతకు గురైన విద్యార్థినులకు పాఠశాల ప్రాంగణంలోనే వైద్య చికిత్స అందిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఈ ఘటనపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారు. జి సి డి ఓ ఎంఈఓ మరియు ఏపీసీ లు పాఠశాలకు చేరుకుని వైద్య సేవలు, ఇతర అవసరమైన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి అనంతపురం కూడా వైద్య బృందంతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, గత రాత్రి విద్యార్థినులకు భోజనంలో అన్నం, సాంబారు మరియు బీరకాయ కూర వడ్డించారు. రాత్రి విధుల్లో తిమ్మక్క, పీజీటీ (ఫిజిక్స్), మరియు నాగలక్ష్మి, ఆప్షనల్ ఎడ్యుకేషన్ టీచర్ ఉన్నారు.వైద్యుల ప్రాథమిక సమాచారం ప్రకారం ఇప్పటివరకు విద్యార్థినుల్లో ఎలాంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు గుర్తించబడలేదు. అస్వస్థతకు గురైన విద్యార్థినులందరి ఆరోగ్య పరిస్థితిని వైద్య బృందం నిరంతరం పర్యవేక్షిస్తోంది.ఈ ఘటనకు గల అసలు కారణాలను తెలుసుకునేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి సమగ్ర విచారణకు ఆదేశించారు. ఆహార పదార్థాల తయారీ, నాణ్యత, నిల్వ, వడ్డింపు తదితర అంశాలతో పాటు సంబంధిత సిబ్బంది విధులు, బాధ్యతలపై కూడా విచారణ చేపట్టారు.విచారణలో బాధ్యులుగా తేలిన అధికారులు లేదా - మిగతా3లో






గుడి కమిటీల్లో.... నాయి బ్రాహ్మణులకు స్థానం..!!

....నాయిబ్రాహ్మణుల ఆర్థిక అభివృద్ధికి అండగా ఉంటాం... కార్పొరేట్ స్థాయిలో సెలూన్ల ఏర్పాటుకు సహకరిస్తా.

--ధన్వంతరి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం, నవంబర్ 17 సీమవార్త:

నాయిబ్రాహ్మణులు ఆర్థికంగా ఎదిగేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హామీ ఇచ్చారు. అభివృద్ధికి తోడుగా నిలవాలని, తాను వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని టీ కూడలిలో సోమవారం నిర్వహించిన ధన్వంతరి జయంతి మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఉప్పటూరి బాల గురుస్వామి, రాష్ట్ర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి ఆలయ కమిటీలో నాయిబ్రాహ్మణులకు స్థానం కల్పించిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.నాయిబ్రాహ్మ ణులు కూడా తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని కోరారు. నాయిబ్రాహ్మణులు కార్పొరేట్ స్థాయిలో సెలూన్లు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ధన్వంతరి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతానన్నారు. అలాగే కళ్యాణదుర్గంలో నాయిబ్రాహ్మణుల కోసం కళ్యాణమంటపం నిర్మించేందుకు స్థలం కేటాయించే విషయాన్ని ఎన్నికల అనంతరం కలెక్టర్, ఆర్డీఓలతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు.



పండించిన పంట నేరుగా..... రైతు బజార్లో అమ్ముకోవచ్చు..!!

....పుట్టపర్తిలో నూతన రైతు బజార్ పనుల పరిశీలన

....చిత్రావతి బ్రిడ్జి సమీపంలో రైతు బజార్ నిర్మాణ పనులు వేగవంతం

....నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలి - వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్

....బాబా జయంతిలోపు అందుబాటులోకి తేవాలని ఆదేశం

పుట్టపర్తి, నవంబర్ 17 (సీమవార్త బ్యూరో) :

పుట్టపర్తి పట్టణంలో చిత్రావతి బ్రిడ్జి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న రైతు బజార్ నిర్మాణ పనులను వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ మంగళవారం పరిశీలించారు. నిర్మాణ ప్రాంతంలో తిరిగి పనుల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు. చేపట్టిన పనుల వివరాలను అధికారులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఏయే పనులు పూర్తయ్యాయో, ఇంకా ఏయే పనులు మిగిలి ఉన్నాయో పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దని, నిర్దేశించిన సమయంలోపు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. బాబా జయంతిలోపు రైతు బజార్ ను అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. నూతన రైతు బజార్ అందుబాటులోకి వస్తే రైతులకు తమ పంట ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. వ్యాపారులకు, ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. రైతు బజార్ తో పట్టణంలో వ్యాపార కార్యకలాపాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాయలసీమను మర్చిపోయిన ముఖ్యమంత్రి.. ప్రైవేటు వ్యక్తికి రాష్ట్ర పండగ!

శ్రీ బాగ్ ఒప్పందం ఎటుపోయింది? సీమ ఎడారిగా మారినా పట్టించుకోరా?

తాడిపత్రి నవంబర్ 17 సీమ వార్త: తనకు వ్యక్తిగత ప్రయోజనం చేకూర్చిన వ్యక్తులు చనిపోతే, వారి జయంతిని రాష్ట్ర పండగగా చేయాలని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు. తెలుగు వారి ఐక్యత కోసం జాతీయ నాయకులుగా ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసిన మహానుభావులను విస్మరించడం పలు విమర్శలకు తావిస్తోంది. ముఖ్యంగా శ్రీ బాగ్ ఒప్పందాన్ని 1953 లో అమలు చేసిన సీమాంధ్ర పెద్దల గురించి ముఖ్యమంత్రి ఏ రోజూ మాట్లాడటం లేదని విమర్శకులు అంటున్నారు. శ్రీ బాగ్ ఒప్పందం కేవలం ఒక ఒప్పందం కాదు, రాయలసీమ ప్రజలకు ఇచ్చిన హామీ. ఆ హామీని నిలబెట్టుకోకుండా కేవలం పండగలు ప్రకటిస్తే సీమ ప్రజలకు ఏం ఒరుగుతుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం కృష్ణా, తుంగభద్ర నదుల నీటి వాటాలలో మొదటి ప్రాధాన్యత రాయలసీమకే ఉంది. అయితే నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు ఒక్క ప్రాజెక్టును కూడా నిర్మించకపోవడం వలన ఈ రోజు రాయలసీమ ప్రాంతం ఎడారిగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేక బోర్లు ఎండిపోతున్నాయి, పంటలు ఎండిపోతున్నాయి. రైతులు వలస వెళ్తున్నారు. ఇలాంటి సమయంలో పండగలకు కోట్లు ఖర్చు చేయడం కంటే, చెరువులకు నీళ్లు నింపితే చాలని రైతులు అంటున్నారు. పొట్టి శ్రీరాములు, నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య లాంటి మహానుభావుల త్యాగాలను మర్చిపోయి, ప్రైవేటు వ్యక్తులను గొప్ప చేస్తే చరిత్రను అవమానించినట్టే అవుతుందని పలువురు అంటున్నారు. తెలుగు రాష్ట్రం కోసం ప్రాణం ఇచ్చిన పొట్టి శ్రీరాములు జయంతిని కూడా ఇంత ఘనంగా చేయలేదు. మరి ప్రైవేటు వ్యక్తికి మాత్రం ఎందుకు ఇంత ప్రాధాన్యత అని ప్రజలు అడుగుతున్నారు. రామోజీరావు లాంటి ప్రైవేటు వ్యక్తి జయంతిని రాష్ట్ర పండగగా ప్రకటించడంతో భవిష్యత్తులో రాబోయే ముఖ్యమంత్రులు కూడా ఇలాంటి అనుకూల తప్పుడు నిర్ణయాలు తీసుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పండగ అంటే ప్రభుత్వ ఖజానా నుంచి కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. ఆ డబ్బు రాయలసీమలో నీటి ప్రాజెక్టులకు పెడితే రైతులకు మేలు జరుగుతుందని రైతులు అంటున్నారు. ఇప్పుడు ఒక ప్రైవేటు వ్యక్తికి చేస్తే,



రేపు ఇంకో ముఖ్యమంత్రి తనకు నచ్చిన వాడికి చేస్తాడు. ఇలా అయితే రాష్ట్ర పండగ అనే దానికి విలువే ఉండదని మేధావులు అంటున్నారు. చివరగా ప్రజలు అడుగుతున్న ఒక్కటే ప్రశ్న.. రాయలసీమకు నీళ్లు కావాలా? లేక పండగలు కావాలా? ప్రజలే నిర్ణయించాలి.

ప్రజాసేవే మా ఊపిరి మీ ఇంటి ఆడబిడ్డలా సేవ చేస్తా.

గడపగడపకూ వెళ్తాం ప్రజాసేవే మా ఊపిరి. గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ముళ్ళగూరి శ్రీలక్ష్మి.

సర్పంచ్ అభ్యర్థి శ్రీలక్ష్మి ఘనంగా నామినేషన్ దాఖలు. మూడు గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యం.

ధర్మవరం నవంబర్ 17 సీమ వార్త: ధర్మవరం నియోజకవర్గం లోని బత్తలపల్లి మండలం సంజీపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా టిడిపి సీనియర్ నాయకుడు ముల్లగూరి సతీష్ సతీమణి శ్రీలక్ష్మి బత్తలపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో తమ మద్దతుదారుల సమక్షంలో ఘనంగా నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సంజీపురం పంచాయతీ పరిధిలో సీనియర్ టిడిపి నాయకుడుగా ముళ్లగూరి సతీష్ కుటుంబానికి ప్రజల్లో విశేష ఆదరణ ఉంది. కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల వారిని సమానంగా గౌరవిస్తూ, నిత్యం ప్రజలతో కలుపుగోలుగా ఉంటూ వారి కష్టసుఖాల్లో అండగా నిలిచే కుటుంబంగా స్థానికంగా వీరికి మంచి గుర్తింపు ఉండడం వల్ల ప్రజాబలం సమృద్ధిగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ముల్లగూరి సతీష్ మాట్లాడుతూ, శ్రీలక్ష్మిని సర్పంచ్‌గా గెలిపిస్తే సంజీపురం పంచాయతీ పరిధిలోని మూడు గ్రామాల రూపురేఖలు మార్చేలా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తామని తెలిపారు. ప్రధానంగా మూడు గ్రామాలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం, ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్, ఆధునిక సౌకర్యాలతో కూడిన స్మశానవాటికల నిర్మాణం, గ్రామాలలో అద్దాల్లాంటి బీటీ మరియు సీసీ రోడ్ల ఏర్పాటుతో పాటు మురుగునీటి పారుదల కోసం డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేస్తామని హామీ ఇచ్చారు. వీటితో పాటు ప్రతి వీధిలో ఎల్ఈడీ వీధి దీపాల ఏర్పాటు, పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడికి నేరుగా అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి ముల్లగూరి శ్రీలక్ష్మి మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో భాగంగా సంజీపురం పంచాయతీ పరిధిలోని ప్రతి గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలను నేరుగా కలుసుకొని తమ ప్రచారాన్ని నిర్వహిస్తామని తెలిపారు. తమ కుటుంబం ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తుందని, ప్రజాసేవే తమ కుటుంబ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను స్వయంగా తెలుసుకొని, అధికారుల సహకారంతో వాటి శాశ్వత పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మహిళల సాధికారతకు, యువత ఉపాధి అవకాశాలకు మరియు రైతుల సంక్షేమానికి తమ వంతు సహకారం అందిస్తామని, ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమకు మద్దతు ఇచ్చి సర్పంచ్‌గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.ప్రజల మౌలిక అవసరాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ మూడు గ్రామాలను అన్ని రంగాల్లో



అభివృద్ధి చేసి, మండలంలోనే సంజీపురం పంచాయతీని ఆదర్శంగా నిలపడమే తమ ప్రధాన ధ్యేయమని ముళ్ళగూరి శ్రీలక్ష్మి, సతీష్ దంపతులు స్పష్టం చేశారు. ప్రజల్లో ఉన్న ఆదరణ, అన్ని వర్గాల నుంచి లభిస్తున్న అపూర్వ మద్దతుతో పాటు తెలుగుదేశం పార్టీలో దీర్ఘకాలికంగా పనిచేసే ప్రజల్లో నిరంతరము ఉండి చేసిన ప్రజా సేవలకు గాను పరిటాల శ్రీరామ్,నారా లోకేష్ సహకారంతో ఈ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామనే ధీమాను వారు వ్యక్తం చేశారు.

బొమ్మనహాల్ మండలంలో మూడో రోజు 36 సర్పంచ్, 118 వార్డు సభ్యుల నామినేషన్లు

మొత్తం మూడు రోజుల్లో 142 సర్పంచ్, 322 వార్డు సభ్యుల నామినేషన్లు నమోదు



బొమ్మనహాల్, నవంబర్ 17 (సీమ వార్త): బొమ్మనహాల్ మండలంలో రెండో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మూడో రోజు కొనసాగింది. మండలంలోని ఐదు నామినేషన్ కేంద్రాల్లో మంగళవారం అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. మూడో రోజు ఒక్కరోజే 36 మంది సర్పంచ్ అభ్యర్థులు, 118 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను సమర్పించినట్లు ఎన్నికల అధికారి, ఎంపీడీవో విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ గౌరీ శంకర్ వెల్లడించారు. అలాగే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజు నుంచి మూడో రోజు వరకు మొత్తం 142 మంది సర్పంచ్ అభ్యర్థులు, 322 మంది వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. మండలవ్యాప్తంగా ఐదు నామినేషన్ కేంద్రాల్లో ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నిర్వహించినట్లు పేర్కొన్నారు. మూడో రోజు నామినేషన్లతో గ్రామాల్లో ఎన్నికల సందడి మరింత పెరిగింది. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు అభ్యర్థులు తమ మద్దతుదారులు, అనుచరులతో కలిసి నామినేషన్ కేంద్రాలకు చేరుకున్నారు. మూడు రోజుల నామినేషన్ల వివరాలను ఎన్నికల అధికారులు వెల్లడించారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సూర్యనారాయణ రెడ్డిలి

....జన ప్రవాహంతో జోరుగా నల్లమాడ మేజర్ సర్పంచ్ అభ్యర్థి సూర్యనారాయణ రెడ్డి ప్రచారంలి

....నల్లమాడ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానన్న సూర్యనారాయణ రెడ్డిలి





నల్లమడ నవంబర్ 17 సీమ వార్త. నల్లమాడ మేజర్ పంచాయతీ అభ్యర్థి సూర్యనారాయణ రెడ్డి జన ప్రవాహముతో జోరుగా ప్రచారం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభివృద్ధిని వివరిస్తూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా పల్లెల అభివృద్ధి చెందాలన్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని,నల్లమా డ మేజర్ పంచాయతీ అభ్యర్థి డి సూర్యనారాయణ రెడ్డి ని గెలిపించాలని నల్లమాడ మరింత అభివృద్ధి చెందాలంటే డి సూర్యనారాయణ రెడ్డి నీ గెలిపించి అభివృద్ధి తోడ్పడాలని తెలుగుదేశం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేజర్ సర్పంచ్ అభ్యర్థి డి సూర్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ మైలే శంకర, హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, గన్ రెడ్డి, రాజారెడ్డి, ఎం అంజన్ రెడ్డి, రాంప్రసాద్, రామచంద్ర, కే చంద్ర,భాస్కర్ రెడ్డి, డీలర్లు రంగరాజు, శంకర, సి నరసింహులు, ఎస్ కేశవరెడ్డి, ఫకీర్ నాయక్, నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు భువనేశ్వర్ రెడ్డి, కేశవులు, డి హనుమంత్ రెడ్డి, ఎం నరసింహులు, సూర్యనారాయణ రెడ్డి, అని మేటర్ దామోదర్, సాయి, చెన్నారెడ్డి, ఎస్ అమర్నాథ్ రెడ్డి, కిష్టప్ప, రామ్మోహన్, హరి, రమేష్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

గుంతకల్ లో వాలీబాల్ కప్పు గెలిచిన మంగళకర డిగ్రీ కళాశాల

ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ లో ఘన విజయం

ఫైనల్ లో అనంతపురం ప్రభుత్వ కళాశాలపై గెలుపు

విజేతలకు ఘనంగా అభినందనలు తెలిపిన యాజమాన్యం



పుట్టపర్తి, నవంబర్ 17 (సీమవార్త బ్యూరో) : గుంతకల్ లో జరిగిన ఇంటర్ కాలేజియేట్ వాలీబాల్ టోర్నమెంట్ లో పుట్టపర్తి మండలం జగరాజుపల్లికి చెందిన మంగళకర డిగ్రీ కళాశాల జట్టు విజేతగా నిలిచి కప్పును గెలుచుకుంది. ఎస్ కే యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ టోర్నమెంట్ ను అనంతపురం జిల్లా గుంతకల్ లోని ఎస్ కే పీ డిగ్రీ కళాశాలలో నవంబర్ 13, 14 తేదీలలో నిర్వహించారు. ఎస్ కే యూనివర్సిటీ పరిధిలోని వివిధ కళాశాలల జట్లు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నాయి. మొదటి రోజు నుంచే పోటీలు హోరాహోరీగా సాగాయి. ప్రతి మ్యాచ్ లోనూ ఆటగాళ్లు తమ ప్రతిభను ప్రదర్శించారు. సెమీ ఫైనల్ దాటి ఫైనల్ కు అనంతపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఏ) జట్టు, మంగళకర డిగ్రీ కళాశాల జట్టు చేరుకున్నాయి. ఫైనల్ పోటీ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. రెండు జట్లు గెలుపు కోసం చివరి వరకు పోరాడాయి. కీలక సమయంలో సమన్వయంతో ఆడిన మంగళకర జట్టు ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది. విజయం సాధించిన వెంటనే మంగళకర ఆటగాళ్లు సంబరాలు చేసుకున్నారు. ప్రేక్షకులు చప్పట్లతో అభినందించారు. ఈ విజయం మంగళకర డిగ్రీ కళాశాలకు గర్వకారణమని యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా మంగళకర విద్యాసంస్థల మేనేజింగ్ ట్రస్ట్ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆర్య ప్రకాష్, ఏవో జయ చంద్రారెడ్డి, మంగళకర డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ రమేష్ బాబు, పీడీ శ్రీనివాసులు మరియు అధ్యాపక బృందం విజేతలను అభినందించారు. క్రీడలతో పాటు చదువులోనూ ముందుండాలని ఆకాంక్షించారు.

టైలర్స్ కాలనీలో దోమల బెడదకు చెక్..

23, 24, 25 వార్డులలో ముమ్మరంగా ఫాగింగ్

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా చర్యలు



తాడిపత్రి నవంబర్ 17 సీమ వార్త: తాడిపత్రి పట్టణంలోని 23, 24, 25 వార్డుల పరిధిలోని టైలర్స్ కాలనీలో దోమల బెడదను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా వార్డుల పరిధి అంతటా ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు కౌన్సిలర్ టింకర్ హబీబుల్లా, 24వ వార్డు కౌన్సిలర్ టింకర్ హుస్సేన్ బాషా, 25వ వార్డు కౌన్సిలర్ పోతుల గంగాధర్, శివానగర్ ఇన్చార్జ్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.దోమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని, అందుకే ముందస్తుగానే ఫాగింగ్ చేపట్టామని కౌన్సిలర్లు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వార్డుల్లోని ప్రధాన వీధులు, లోపలి వీధుల్లో ఫాగింగ్ చేశారు. ప్రతి వీధిలోనూ ఫాగింగ్ మిషన్ తిప్పి దోమల నివారణకు చర్యలు తీసుకున్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కౌన్సిలర్లు సూచించారు. ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటిస్తే దోమలు తగ్గుతాయని చెప్పారు. ఫాగింగ్ చేయడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. దోమల బెడద తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, వార్డు అభివృద్ధికి మరియు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నట్లు కౌన్సిలర్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రాధాన్యతగా, ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మిగిలిన వార్డుల్లో కూడా ఫాగింగ్ చేస్తామని కౌన్సిలర్లు తెలిపారు. దోమల బెడద తగ్గే వరకు ఫాగింగ్ కొనసాగిస్తామని చెప్పారు.

ప్రగతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో...పోక్సో చట్టం పై అవగాహన సదస్సు.





పెనుగొండ నవంబర్ 17 సీమ వార్త. పెనుకొండ పట్టణం లోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ప్రగతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరియు పెనుకొండ మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యం లో ..విద్యార్థినీ విద్యార్థులకు ఫోక్సో. చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ అవగాహన కార్యక్రమం లో విద్యార్థినీ విద్యార్థులకు ఫోక్సో చట్టంపై న్యాయవాదులు ప్రత్యూష, జావేద్ హుస్సేన్ విద్యార్థులతో మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను, హింసలను అవి ప్రేరేపితమయ్యే అంశాలను క్షుణ్ణంగా వివరించారు.ఇంట్లో తల్లిని , చెల్లిని గౌరవించే ప్రతి వ్యక్తి సమాజంలో ప్రతి స్త్రీ పట్ల గౌరవంతో మెలుగుతాడని సభ్యసమాజంలో మన సంస్కృతిని సంప్రదాయాలను మరవకూడదనిని ఎదుటి వ్యక్తిపై గౌరవించాలని ఆడపిల్లలు , మహిళలపై మాతృ, సోదర ప్రేమ చూపాలని...చట్టాలని అతిక్రమిస్తే వాటి పర్యవసానం జీవితం దుర్భరమవుతుందని.చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని..కావునా ప్రతి విద్యార్థి రేపటి సమాజానికి గొప్ప పౌరులవ్వాలని తెలియచేశారు... ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.వెంకట్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

వీధి దీపాలు ఏర్పాటు



మడకశిర నవంబర్ 17 సీమ వార్త మండల పరిధిలోని హరే సముద్రం పంచాయతీ బిసి కాలని లో విద్యుత్ లైను పునర్ధరించి కొత్త ఎల్ఈడి బల్బుల మంగళవారం అమర్చారు ఈ కార్యక్రమంలో హరేసముద్రం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, బిసి నాయకులు కురుబ కరియన్న ఆధ్వర్యంలో బిసి కాలని లో విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపారు, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీగా గా ఓడి పోయిన కూడా ప్రజల సమస్యలు పరిస్కారం చూపిస్తున్నారు ఆని కాలని ప్రజలు తెలుగుదేశం నాయకుల అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు బీసీ సెల్ అధ్యక్షుడు కరియన్న మాట్లాడుతూ తన వంతుగా ప్రజల కోసం సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తుంటానని ఎన్నికల్లో ఓడినంతమాత్రాన ప్రజలకు సేవ చేయడంలో వెనకంజ వేయనని ఈ సందర్భంగా తెలియజేశారు.

లేపాక్షి మండలంలో సర్పంచ్ అభ్యర్థుల ఎంపికకు వైసీపీ శ్రీకారం..

ఆరు పంచాయతీలకు అభ్యర్థుల ఖరారు..



లేపాక్షి నవంబర్17సీమా వార్త : రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని లేపాక్షి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు హిందూపురంలోని వైసీపీ కార్యాలయంలో నాయకులు సమావేశమై మండలంలోని ఆరు పంచాయతీలకు అభ్యర్థులను ఎంపిక చేశారు.ఈ ఎంపికలో నాయనపల్లి పంచాయతీకి కేశవమూర్తి, కొండూరుకు శ్రీరాములు, కల్లూరుకు హరి, మైదుగోళానికి యశోద, కంచిసముద్రానికి సురేష్ రెడ్డి, లేపాక్షి పంచాయతీకి శ్రీలతను అభ్యర్థులుగా ఖరారు చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు వేణురెడ్డి, కన్వీనర్ నిసార్ అహమ్మద్, నాయకులు అంజనరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మిగిలిన ఆరు పంచాయతీలకు కూడా బుధవారం అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు నాయకులు వెల్లడించారు.

శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్



గుంతకల్ నవంబర్ 17 సీమా వార్త అనంతపురం జిల్లా గుంతకల్ మండలం,శ్రీ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ మరియు కుటుంబ సభ్యులను పూర్ణకుంభంతో ఈఓ మేడేపల్లి విజయరాజు,ప్రధాన అర్చకులు కే. రాఘవాచార్యులు గారు ,వేద పండితులు , అర్చకులు స్వాగతం పలికారు, శ్రీ స్వామి వారి దర్శనం అనంతరము యాగశాలలో వేద ఆశీర్వాదం అనంతరము, స్వామి వారి శేష శాస్త్రం తీర్థప్రసాదాలు అందజేశారు.

చెన్నేకొత్తపల్లి మండలంలో సర్పంచి స్థానాలకు 185 నామినేషన్లు

వార్డు సభ్యుల స్థానాలకు 351 నామినేషన్ పత్రాలు దాఖలు. --- ఎంపిడిఓ బాలకృష్ణుడు



చెన్నేకొత్తపల్లి నవంబర్ 18, (సీమ వార్త): గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా ఆఖరి రోజైన మంగళవారం నాటికి చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో వున్న 15 గ్రామ పంచాయతీ సర్పంచుల స్థానాలకు అలాగే 158 మంది గ్రామ వార్డు సభ్యుల అభ్యర్థుల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల నుంచి విశేష స్పందన లభించిందని మండలంలోని సర్పంచి స్థానాలకు మొత్తం 185 నామినేషన్ పత్రాలు,అలాగే గ్రామ వార్డు సభ్యుల స్థానాలకు 351 నామినేషన్ పత్రాలు దాఖలైనట్లు ఎంపీడీవో బాలకృష్ణుడు వెల్లడించారు.గ్రామ పంచాయతీల్లో సర్పంచి పదవులను దక్కించుకోవడానికి వివిధ రాజకీయ పార్టీల మద్దతుదారులు, స్వతంత్ర అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి, రాజకీయ ప్రాబల్యం, స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పలువురు అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచేందుకు ఆసక్తి చూపుతున్నారు.వార్డు సభ్యుల స్థానాలకు కూడా పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు కావడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. సర్పంచి స్థానాలకు ఆఖరి రోజైన మంగళవారం బసంపల్లి 05, వార్డు సభ్యుల స్థానాలకు 8, బసినేపల్లి సర్పంచి స్థానాలకు 5, వార్డు సభ్యుల స్థానాలకు 9, చెన్నేకొత్తపల్లి సర్పంచి స్థానానికి 9, వార్డు సభ్యుల స్థానానికి 28, గంగినేపల్లి సర్పంచి స్థానానికి 1,వార్డు సభ్యుల స్థానానికి 6 , గంగినేపల్లి తాండా సర్పంచి స్థానానికి 08, వార్డు సభ్యుల స్థానానికి 09, కనుముక్కల, సర్పంచి స్థానానికి 03, వార్డు సభ్యుల స్థానానికి 04, మేడాపురం సర్పంచి స్థానానికి 04, వార్డు సభ్యుల స్థానానికి 28, ముష్టికొవేల సర్పంచి స్థానానికి 04, వార్డు సభ్యుల స్థానానికి 17, నాగశముద్రం సర్పంచి స్థానానికి 02, వార్డు సభ్యుల స్థానానికి 05, న్యామద్దెల సర్పంచి స్థానానికి 06, వార్డు సభ్యుల స్థానానికి 25, ఓబులంపల్లి సర్పంచి స్థానానికి 01,వార్డు స్థానానికి 06, పు లేటిపల్లి సర్పంచి స్థానానికి 03, వార్డు స్థానానికి 11, ప్యాధిండి సర్పంచి స్థానానికి 02, వార్డు స్థానానికి 17, వెల్దుర్తి సర్పంచి స్థానానికి 03, వార్డు స్థానానికి 03, వెంకటం పల్లి సర్పంచి స్థానానికి 04, వార్డు స్థానానికి 09 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

పుట్టపర్తి మండలంలో 14 సర్పంచి స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

14 స్థానాల్లో 7 మహిళలకు, 7 అన్ రిజర్వుడ్ స్థానాలు

132 వార్డులకు రిజర్వేషన్ జాబితా విడుదల

రిజర్వేషన్ల ప్రకటనతో మండలంలో ఎన్నికల వేడి మొదలు

పుట్టపర్తి, నవంబర్ 17 (సీమవార్త బ్యూరో) : పుట్టపర్తి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు సర్పంచి స్థానాలతో పాటు, మొత్తం 132 వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అధికారులు వార్డుల వారీగా పూర్తి జాబితాను విడుదల చేశారు. 14 సర్పంచి స్థానాల్లో సగం, అంటే 7 స్థానాలు మహిళలకు దక్కాయి. మొత్తం స్థానాల్లో 7 అన్ రిజర్వుడ్, 4 బీసీ, 2 ఎస్సీ, 1 ఎస్టీ స్థానాలు ఉన్నాయి. అన్ రిజర్వుడ్ అంటే ఎలాంటి రిజర్వేషన్ లేని సాధారణ స్థానం. ఈ స్థానాల్లో ఏ వర్గం వారైనా పోటీ చేయవచ్చు. సర్పంచి స్థానాల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. అమగొండపాలెం – ఎస్టీ సాధారణ, బొంతలపల్లి – అన్ రిజర్వుడ్ మహిళ, చెర్లోపల్లి – అన్ రిజర్వుడ్ సాధారణ, దిగువచెర్లోపల్లి – అన్ రిజర్వుడ్ మహిళ, ఎరగరాజుపల్లి – అన్ రిజర్వుడ్ మహిళ, జగరాజుపల్లి – అన్ రిజర్వుడ్ సాధారణ, కప్పల బండ – అన్ రిజర్వుడ్ మహిళ, కొట్లపల్లి – బీసీ మహిళ, నిడిమామిడి – బీసీ సాధారణ, పైపల్లి – ఎస్సీ మహిళ, పెడబల్లి – బీసీ సాధారణ, రాచువారిపల్లి – ఎస్సీ సాధారణ, వెంగళమ్మచెరువు – బీసీ మహిళ, వెంకటగారిపల్లి – అన్ రిజర్వుడ్ సాధారణ. వార్డుల విషయానికి వస్తే, పెడబల్లిలో అత్యధికంగా 14, నిడిమామిడి, వెంగళమ్మచెరువుల్లో 12 చొప్పున, చెర్లోపల్లి, దిగువచెర్లోపల్లిల్లో 10 చొప్పున, మిగిలిన 8 పంచాయతీల్లో 8 చొప్పున వార్డులు ఉన్నాయి. ప్రతి వార్డుకు కూడా అన్ రిజర్వుడ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరీల్లో సాధారణ, మహిళ రిజర్వేషన్లు కేటాయించారు. రిజర్వేషన్ జాబితా వెలువడడంతో మండలంలో ఎన్నికల వేడి మొదలైంది. తమ వార్డు ఏ కేటగిరీలో ఉందో తెలుసుకుని ఆశావహులు ప్రచారానికి సిద్ధమవుతున్నారు.

19న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక



అమరాపురం నవంబర్ 17 సీమ వార్త మండలంలో ఎంపిటిసిలుగా విజయం సాధించిన సభ్యుల నుండి ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్షన్ సభ్యుడు ఎంపిక కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు నామినేషన్లను అర్హత కలిగిన సభ్యుల నుండి స్వీకరించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు మండల అభివృద్ధి అధికారి రామారావు తెలిపారు. అదే రోజు 10:00 నుండి 12:00 గంటల లోపు స్క్రూటినీ, 12 గంటల నుండి 1:00 లోపు చెల్లుబాటు అయిన నామినేషన్లను ఎన్నికల అధికారులు ప్రకటించబడతారు. అదేరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుండి ఎంపీటీసీలచే ప్రమాణ స్వీకారం చేయించిన తర్వాత కో ఆప్షన్ ఎంపిక అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎంపీపీ మరియు వైస్ ఎంపీపీ లఎంపిక చేయడం జరుగుతుందని కావున ఎంపీటీసీలుగా ఎంపికైన సభ్యులు తప్పకుండా హాజరై సహకరించాలని ఆయన కోరారు.

కదిరేపల్లి సర్పంచ్ అభ్యర్థిగా డి రంగప్ప ఏకగ్రీవ ఎంపిక



మడకశిర నవంబర్ 17 సీమ వార్త మండల పరిధిలోని కదిరేపల్లి టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా గుర్రపు కొండ గ్రామానికి చెందిన మాజీ డీలర్ సీనియర్ టిడిపి నాయకుడు డి రంగప్పను ఏకగ్రీవంగా మంగళవారం మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి ఎంపిక చేశారు. గతంలో సర్పంచ్ గా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన డి రంగప్పను తిరిగి ఈసారి సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక కావడం జరగడంతో పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి భారీ మెజార్టీతో డి రంగాపను గెలిపించుకుంటామని ఈ సందర్భంగా పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన డి రంగప్ప కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని దానిలోని భాగంగానే డిసెంబర్ రెండవ తేదీన జరుగు సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు శ్రీరామప్ప, తిప్పే స్వామి, డి పాండురంగప్ప, డి రంగనాథ్, డి రాజన్న, శ్రీనివాస్, స్కూల్ కమిటీ చైర్మన్ తదితరులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాసేవ చేసిన వారికే సర్పంచిగా పట్టం కట్టండి



మడకశిర నవంబర్ 17 సీమ వార్త ఇప్పటికే ప్రజాసేవలో నిమగ్నమైన నాయకులకు సర్పంచ్ పటం కట్టాలని నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం కరికెర పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. వివరాలకు వెళితే నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం కరికెర పంచాయతీలో ఇప్పటికే చాలా గ్రామాలలో తాగునీటి సమస్య, డ్రైనే సమస్య వీధిలైట్ల సమస్య ఉండగా సీనియర్ టిడిపి నాయకులు దాసరపల్లి నాగభూషణం, హెచ్ గొల్ల హట్టి చిత్తయ్య తమ వంతుగా ప్రజాసేవ చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పంచాయతీ ప్రజలు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా కరికెర, దాసరపల్లి, హీరేతుర్పి, హెచ్ గొల్ల హట్టి తదితర గ్రామాలలో తాగునీటి సమస్య, వీధిలైట్ల ఉండటంతో, తమ వంతుగా చిత్తయ్య, నాగభూషణం తమ సొంత నిధులతో ఇప్పటికే ప్రజా సౌకర్యాలను చేపట్టడం జరిగిందని ఇటీవల హంద్రీనీవా కాలువ పనుల ఇబ్బందులు ఉండగా దాదాపు 75 వేల రూపాయలతో ఆ పనిని పూర్తి చేయడం జరిగిందని దీంతో వారు సర్పంచ్గా ఎన్నికైతే మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని కరికెర పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ పరిధిలోని గ్రామ సమస్యల పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తున్నారని అలాంటి వారికి అవకాశం కల్పించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. సర్పంచుల పదవీకాలం అయినప్పటినుండి వీరే తమవంతుగా గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆర్థికంగా వారు తమ వంతుగా కృషి చేస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటున్నారని దీంతో పంచాయతీలోని ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజులు ప్రత్యేక చొరవ తీసుకొని నాగభూషణం, కానీ చిత్తయ్యకు కానీ అవకాశం కల్పించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

ఉగాది నుంచి దసరా వరకు.. పెద్దమ్మ గుడి హుండీకి భారీ ఆదాయం



తాడిపత్రి నవంబర్ 17 సీమ వార్త: శ్రీనివాసపురం పొలిమేర పెద్దమ్మ గుడి కమిటీ సభ్యులు అందరూ కలిసి మంగళవారం హుండీ లెక్కించారు. ఉగాది నుండి దసరా వరకు మొత్తం రెండు లక్షల ముప్పై నాలుగు వేల ఇరవై రూపాయలు వచ్చినట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య స్వామి, బుజ్జయ్య, బలిజ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, దబ్బర బాబు, మురుగన్ బాలు, కత్తి రామాంజులు రెడ్డి, నరేంద్ర, నాగేష్, కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు. హుండీ లెక్కింపులో భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సమక్షంలోనే లెక్కింపును పారదర్శకంగా నిర్వహించారు. ఉగాది నుండి దసరా వరకు గుడిలో ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. ఆ సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండేదని కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు సమర్పించిన ప్రతి రూపాయిని గుడి అభివృద్ధికి వినియోగిస్తామని కమిటీ సభ్యులు ప్రకటించారు. గుడి అభివృద్ధి పనులకు ఈ ఆదాయం ఉపయోగపడుతుందని చెప్పారు. తదుపరి హుండీ లెక్కింపును కూడా ఇదే విధంగా భక్తుల సమక్షంలో నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

తాడిపత్రిలో ఘనంగా గర్మి వేడుక...తరలివచ్చిన భక్తులు

ఐదు వేల మందికి అన్నదానం



తాడిపత్రి నవంబర్ 17 సీమ వార్త: తాడిపత్రి పట్టణంలో బండమసీద్ దగ్గర జండాకట్ట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గర్మి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైనారిటీ నాయకుడు మున్నా (గయాజ్ బాషా) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాషు, ఖలీల్, మొహమ్మద్ గౌస్, అఫ్రోజ్, సయ్యద్ అబుల్, ఖాజా తదితరులు పాల్గొన్నారు. వేడుకలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జండా కట్టడం, ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. వేడుకతో ఆ ప్రాంతమంతా భక్తిభావంతో నిండిపోయింది. ఈ సందర్భంగా దాదాపు ఐదు వేల మందికి అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమంలో ప్రజలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అన్నదానం గొప్ప కార్యక్రమమని, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ముఖ్య అతిథి మున్నా గయాజ్ బాషా అన్నారు. కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. వేడుక కోసం ప్రత్యేకంగా లైటింగ్, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఏటా ఇలాగే ఘనంగా వేడుక నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. వేడుకను విజయవంతం చేయడానికి కమిటీ సభ్యులు, స్థానిక యువకులు, భక్తులు కృషి చేశారు.

గ్రంథాలయాలు విద్య బాండగారాలు.

...గోరంట్ల గ్రంథాలయంలో కవి సమ్మేళనం.

.... గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో వారోత్సవ కార్యక్రమాలు.



గోరంట్ల నవంబర్ 17 సీమ వార్త గోరంట్ల శాఖ గ్రంథాలయం గ్రంథాలయం లో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలులో భాగంగా గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రచయిత ఎం.సీ.గంగాధర్, రామాంజనేయులు, రచయిత నరెద్దుల రాజారెడ్డి విచ్చేసి మొదటగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం చదువుల పండుగ, నేటి బాలలే రేపటి ప్రతిభావంతులు, అమ్మే తొలి దైవం మీద గేయం ,పుస్తకాల అనే శీర్షికతో రాసిన కవిత ఉద్దేశించి కవి సమ్మేళనం నిర్వహించాము ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ఎంఈఓ శ్రీరాములు , గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆదినారాయణ , కార్యదర్శి శ్రీనివాస గుప్త, కమిటీ సభ్యులు రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు నరహరి మూర్తి , రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకటరమణ, భాష సాహెబ్ , రమేష్ బాబు , బాబయ్య, రామకృష్ణారెడ్డి ,ప్రసాద్ , డాక్టర్ భాషా, లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు అంజన రెడ్డి, సుధాకర్ రెడ్డి గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ పీఠంపై.. గోరంట్ల జనసేన జెండా.

...గోరంట్ల జడ్పీటీసీ సునేత్ర అనిల్ యాదవ్‌కు ఘన సన్మానం.

....సత్కరించిన గోరంట్ల మండల జనసేన నాయకులు



గోరంట్ల నవంబర్ 17 సీమ వార్త ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీగా భారీ మెజారిటీతో విజయం సాధించిన సునేత్ర అనిల్ యాదవ్ ని గోరంట్ల మండల జనసేన పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. గోరంట్ల మండలంలో జనసేన పార్టీకి జడ్పీటీసీ స్థానం దక్కడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ విజయానికి సహకరించిన జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి సవితమ్మ కి, గోరంట్ల మండల కూటమి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గోరంట్ల మండల ప్రజలు ఇచ్చిన ఈ విజయాన్ని, ప్రజాతీర్పును శిరసావహిస్తూ రానున్న రోజుల్లో జడ్పీటీసీ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని, మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాటం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ అఖండ విజయానికి సహకరించిన గోరంట్ల మండల ప్రజలకు, ఓటర్లకు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి సురేష్, ఉమ్మడి అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి చిలమత్తూరు వెంకటేష్, మండల అధ్యక్షులు సంతోష్, వానవోలు సింగిల్ విండో డైరెక్టర్ నాగేష్, వీర మహిళ కావేరి, మండల నాయకులు రాఘవేంద్ర, శ్రీనివాసులు, సర్దార్, గోవిందప్ప, తిరుపాల్, శ్రీరాములు, వసీం, దేవులచెరువు రమేష్, గాజుల రమేష్, మునీంద్ర, మందల పల్లి రామాంజి.సింగిరెడ్డిపల్లి రమేష్, రామంజి, మైలారి, ఈశ్వర, నాగభూషణ, హేమంత్ నాగేంద్ర, వెంకటరమణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ కుర్చీకి బేరం..గుడి పేరుతో ముడుపు

అభ్యర్థులతో చర్చించి ఏకగ్రీవం చేస్తున్న గ్రామపెద్దలు ఆర్థికంగా లేని ఆశావాహుల నిట్టూర్పు!

ప్రజాభిప్రాయంతో పని లేదు.. దనం ఉంటే సర్పంచ్..



తాడిపత్రి నవంబర్ 17 సాయంకాలం (సీమవార్త): తాడిపత్రి మండలంలోని ఒక గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సంచలన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సర్పంచ్ పదవికి పోటీ చేయకుండా ఉండేందుకు 15 లక్షల రూపాయలను గుడికి విరాళంగా ఇచ్చారని విశ్వసనీయ సమాచారం అందుతోంది.

అభ్యర్థులతో చర్చించి ఏకగ్రీవం చేస్తున్న గ్రామపెద్దలు:
గ్రామంలో సర్పంచ్ పదవి కోసం పోటీ తీవ్రంగా ఉండటంతో, గ్రామపెద్దలు అభ్యర్థులతో చర్చించి ఏకగ్రీవం కోసం ప్రయత్నించినట్టు సమాచారం. పోటీ చేస్తే లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని, అంతకంటే గుడికి విరాళం ఇచ్చి ఏకగ్రీవం చేసుకోవడం మంచిదని పెద్దలు నిర్ణయించినట్టు గ్రామస్తులు చెప్పుకుంటున్నారు. అయితే ఇది నిజంగా గుడికి విరాళమా? లేక పోటీ నుంచి తప్పుకోవడానికి ఇచ్చిన ముడుపా? అని గ్రామంలో చర్చ జరుగుతోంది. 15 లక్షలు గుడికి ఇచ్చారంటున్నారు కదా, మరి ఆ డబ్బుకు రసీదు ఉందా? గుడి కమిటీ లెక్క చెప్తుందా? లేక ఆ డబ్బు పెద్దల చేతుల్లోనే ఆగిపోయిందా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఆర్థికంగా లేని ఆశావాహుల నిట్టూర్పు:
ఆర్థికంగా లేని ఆశావాహులు మాత్రం నిట్టూర్పు విడుస్తున్నారు. తమకు డబ్బు లేకపోవడం వల్లనే పోటీ నుంచి తప్పుకోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓటు వేసి నాయకుడిని ఎన్నుకునే హక్కు ప్రజలది. కానీ డబ్బుతో ఏకగ్రీవం చేస్తే ప్రజల ఓటు హక్కును లాగేసుకున్నట్టే అవుతుందని గ్రామస్తులు అంటున్నారు. ప్రజాభిప్రాయంతో పని లేదు.. దనం ఉంటే సర్పంచ్.. ఇప్పుడు గ్రామంలో అందరి నోటా ఇదే మాట. ప్రజలు ఎవరిని కోరుకుంటున్నారో పట్టించుకునే వారు లేరు. దనం ఉంటే చాలు సర్పంచ్ అయిపోవచ్చు అనే పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా గుడి పేరుతో డబ్బు తీసుకోవడం ఎన్నికల నియమాలకు విరుద్ధం. ఇలాగే వదిలేస్తే ప్రతి గ్రామంలో ఇదే ఆచారం అయిపోతుందని అంటున్నారు. గ్రామంలో ఇప్పుడు అందరి నోటా ఇదే మాట.. 15 లక్షలు గుడికి వెళ్లాయా? లేక ఎవరి జేబులోకి వెళ్లాయా? అని గుసగుసలు వినిపిస్తున్నాయి..

ఐదు నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి

నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించాలి -- అభ్యర్థులకు సూచన



బొమ్మనహల్, నవంబర్ 17 (సీమ వార్త): బొమ్మనహల్ మండలంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేందుకు పోలీసు శాఖ ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మూడవ రోజు నామినేషన్ల సందర్భంగా మండలంలోని ఐదు నామినేషన్ కేంద్రాలను ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి, ఎస్ఐ నబీ రసూల్ పోలీసు సిబ్బందితో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా బొమ్మనహల్, ఉంతకల్లు, ఉద్దేహాల్ తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలీసు సిబ్బంది విధులు, అభ్యర్థుల, వారి అనుచరుల రాకపోకలను పరిశీలించారు. ప్రతి కేంద్రం వద్ద తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో జరగాలని అన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఎలాంటి గొడవలు, ఘర్షణలకు తావివ్వకుండా ప్రశాంతంగా తమ నామినేషన్లు దాఖలు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాజకీయ కక్షలు, పరస్పర ఆరోపణలు, దాడులు, బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కావాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ఇతరులను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అవసరమైతే రౌడీషీట్లు తెరవడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.అభ్యర్థులు తమ అనుచరులకు కూడా శాంతియుతంగా వ్యవహరించాలని సూచించాలని, ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు మండలవ్యాప్తంగా పోలీసుల నిఘా కొనసాగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, రాజకీయ నాయకులు, అభ్యర్థులు పోలీసు శాఖకు సహకరించాలని ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వర రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నబీ రసూల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.ఐ.ఆర్ విధానాన్ని ఆపాలి

రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్. ఎస్.పి) కరపత్రం విడుదల

బీజేపీ విధానాలు, ఫాసిజానికి వ్యతిరేకంగా

ప్రజాస్వామ్య ఉద్యమాన్ని బలోపేతం చేద్దాం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

డిసెంబర్ 21న ఢిల్లీలో జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయండి



ధర్మవరం నవంబర్ 17 సీమ వార్త : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు ఢిల్లీలో డిశంబర్ 21 వ తేదీ జరిగే జాతీయ సదస్సును జయప్రదం చేయాలను ఆర్ ఎస్ పి రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు కడప నగరంలోని వారికార్యాలయంలో ఆనంద్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని రాష్ట్ర కమిటీ నాయకులు విడుదల చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ సుబ్బారాయుడు మాట్లాడుతూ...దేశంలో ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువలకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎలాంటి అర్హత కలిగిన ఓటరుకు అన్యాయం జరగకుండా ఎన్నికల సంఘం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటు హక్కును కాపాడటం ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలకమని పేర్కొన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృత ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, కార్మిక హక్కుల సాధన, నిరుద్యోగ సమస్య పరిష్కారం, విద్యా వైద్యం అందరికీ అందుబాటులోకి తీసుకురావడం, ధరల నియంత్రణ, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గోపి, నంద్యాల సుబ్బరాయుడు, బాలకృష్ణ మంజుల నరేంద్ర, నరసింహులు,పాల్గొన్నారు.

పీ. రొప్పాలలో గ్రామ దేవతలకు ఘనంగా జరిగిన జ్యోతులోచ్చవము..

పండుగ వాతావరణం లా నెలకొన్న దళిత కాలిని....





రొద్దం నవంబర్ 17(సీమవార్త) మండల ము లోని పీ. రొప్పాలా గ్రామము లో ని బాటు సుంకలమ్మ, మరియు పెద్దమంతూర్ లోని కొల్లాపురమ్మ అమ్మవారికి మంగళవారం రొప్పాలా దళిత కాలినీ వాసులు జ్యోతులోచ్చవము అంగరంగ వైభోవంగా నిర్వహించారు. బంధువులు, తో కాలినీ అంతా పండుగ వాతావరణం లా నెలకొన్నది.. మహిళలు భక్తి శ్రద్దలతో చేసిన జ్యోతులకు రకరకాలుగా అలంకారములు ఏర్పాటు చేశారు. ఎంతో అందంగా చేసిన జ్యోతులు చాలా ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా బాటు సుంకలమ్మ అమ్మవారికి మరియు కొల్లాపురమ్మ అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ లు చేయడముతో అమ్మవార్లు అంగరంగ వైభోవంగా బక్తాధులకు దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమం కు స్థానిక నాయకులు రాజకీయ పార్టీలకు అతీతంగా హాజరు కావడముతో అందరూ కలిసిపోయారు. ఈ కార్యక్రమం లో పెద్దమంతూర్, రొప్పాలా, పీ. కొత్తపల్లి, భూధిపల్లి, కలిపి గ్రామస్తులు లతో పాటు పెద్ద ఎత్తున బంధువులు కూడా తరిలివచ్చా రు.

దేవరహట్టి పంచాయతీ టిడిపి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవ ఎంపిక



మడకశిర నవంబర్ 17 సీమ వార్త తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి , మన నూతన జడ్పిటిసి సభ్యుడు కే ఎన్ పల్లి సురేష్ , సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప , టిడిపి మండల అధ్యక్షుడు లక్ష్మినరసప్ప ఆశీస్సులతో మంగళవారం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం దేవరహట్టి పంచాయతీ తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిని చిత్ర శేఖర్ యాదవ్ ని ఎన్నుకోవడం జరిగింది.ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలవడంలో చిత్ర శేఖర్ యాదవ్ పాత్ర చాలా ముఖ్యమైనది అలాగే మన పంచాయతీలో మన పార్టీకి కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడి తన వతూ సహాయం చేస్తాడు .ఈసారి ప్రతి ఒక్కరు కష్టపడి అన్నాను గెలిపించుకొని వైసీపీ కంచు కోటను బద్దలు కొట్టాలి అని పంచాయతీ ప్రజలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి చిత్రశేఖర్ యాదవ్ అని టిడిపి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకోవడం జరిగింది.

పాపిరెడ్డి పల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

-- ఆరుగురికి తీవ్ర గాయాలు



సోమందేపల్లి నవంబర్ 17 సీమ వార్త మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లి సమీపంలో కర్నూలు నుంచి వస్తు పాలసముద్రం వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తాపడింది. కారులో ఒక బాలుడు, ఒక వృద్ధ మహిళతో కలిపి ఆరుగురు ప్రయాణిస్తున్నారు.వెంటనే స్పందించిన స్థానికులు బోల్తా పడిన కారులో ఉన్న వ్యక్తులను సురక్షితంగా కిందకు దించి 108 వాహనం ద్వారా ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలతో బయటపడ్డారని ఎలాంటి పెద్ద ప్రమాదం లేదని స్థానికులు తెలియజేశారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

16వ వార్డు అభివృద్ధికి అవకాశం ఇవ్వండి

బాసినేని హేమేంద్ర

ముదిగుబ్బ నవంబర్ 17 సీమ వార్త ముదిగుబ్బ: మండల కేంద్రంలోని 16వ వార్డు మెంబర్ అభ్యర్థిగా బాసినేని హేమేంద్ర నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 16వ వార్డులో ప్రధానంగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు వీధిలైట్లు, డ్రైనేజీ, సీసీ రోడ్లు తదితర మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా నిరంతరం శ్రమిస్తానన్నారు. వార్డు అభివృద్ధికి తనకు ఒక అవకాశం కల్పించి గెలిపించాలని 16వ వార్డు ప్రజలను కోరారు.



జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో రోడ్డుపై ఇరుక్కున్న టెన్ వీలర్.. తప్పిన పెను ప్రమాదం



బొమ్మనహల్, నవంబర్ 17 (సీమ వార్త):బొమ్మనహల్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో టెన్ వీలర్ వాహనం రోడ్డుపై ఇరుక్కుపోవడంతో కొద్దిసేపు తీవ్ర ఆందోళన నెలకొంది. పాఠశాల సమీపంలోనే విద్యుత్ కేబుల్, డీపీ (ట్రాన్స్‌ఫార్మర్) ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు భయాందోళనకు గురయ్యారు.నిత్యం విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలతో రద్దీగా ఉండే పాఠశాల రహదారిపై ఈ ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యుత్ కేబుల్, డీపీ పక్కనే వాహనం ఇరుక్కుపోవడంతో ఏదైనా విద్యుత్ ప్రమాదం సంభవిస్తుందేమోనని ఆందోళన చెందారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊరట చెందారు. పాఠశాల పరిసరాల్లో వాహనాల రాకపోకల విషయంలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి,ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్ వి ఆర్ జ్యోతి కుమార్.



గుంతకల్ నవంబర్ 17 సీమా వార్త శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో అంతర్ కళాశాలల మహిళల క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం.క్రీడలు విద్యార్థునుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే శక్తివంతమైన సాధనాలని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్ వి ఆర్ జ్యోతి కుమార్ అన్నారు. మంగళవారం గుంతకల్ స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల (అటానమస్) లో విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల మహిళా క్రీడా పోటీలును వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ ఎన్ వి ఆర్ జ్యోతి కుమార్ ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ కేసీ హరికుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి వెలిగించి, అనంతరం జాతీయ పతాకం, క్రీడా పతాకాలను ఆవిష్కరించారు. అతిథులు క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వైస్ ఛాన్స్ లర్ ఎన్. వి.ఆర్ జ్యోతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్తేజాన్ని కలుగజేస్తాయని, క్రీడలు జీవితంలో భాగం కావాలన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడలతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యమన్నారు. క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ కేసీహరి కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉజ్వల భవిష్యత్తును కోరుకొనే ప్రతి విద్యార్థికి విద్యతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమన్నారు. కళాశాల చైర్మన్ డి ఏ మురళీకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వెంకటేశ్వర్లు, యూనివర్సిటీ స్పోర్ట్స్ సెక్రటరీ ఎన్ వి శ్రీనివాసన్,కళాశాల ట్రెజరర్ బండారు అశ్వర్థమ్మ, విశ్రాంత ప్రిన్సిపాల్ లు మరియు ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎంసీ బాలయ్య, కే.రామకృష్ణ నాయుడు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మహమ్మద్ భాషా, వివిధ కళాశాల క్రీడాకారులు పాల్గొన్నారు.

203 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల సందడి.. 3.42 లక్షల మంది ఓటర్లు



ప్రొద్దుటూరు, నవంబర్ 17, (సీమవార్త): వైఎస్సార్ కడప జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధమవుతోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. 13 మండలాల్లోని 203 గ్రామ పంచాయతీల్లో సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నికల కోసం 1,984 పోలింగ్ కేంద్రాలు, 54 క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విడతలో 3,42,983 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 18 నుంచి 20వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 21న నామినేషన్ల పరిశీలన, 22న అప్పీళ్ల స్వీకరణ, 23న అప్పీళ్ల పరిష్కారం, 24న ఉపసంహరణ ప్రక్రియ పూర్తిచేయనున్నారు. నవంబర్ 29న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు. అదే రోజు ఉప సర్పంచి ఎన్నిక కూడా నిర్వహించనున్నారు. సి.కె.దిన్నె, పెండ్లిమర్రి, వల్లూరు, చెన్నూరు, కమలాపురం, చక్రాయపేట, లింగాల, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, వి.ఎన్.పల్లి, వేంపల్లి, వేముల మండలాల్లో ఎన్నికలు జరగనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం 1,984 బ్యాలెట్ పెట్టెలను కేటాయించామని, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఎన్నికల సామగ్రి పంపిణీ, బ్యాలెట్ పెట్టెల భద్రతకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

లేపాక్షి ప్రజలకు ఆధార్ సేవలు.. స్వర్ణగ్రామంలో ప్రత్యేక సౌకర్యం



లేపాక్షి నవంబర్ 17 సీమ వార్త: గ్రామీణ ప్రజలకు ఆధార్ సేవలను మరింత చేరువ చేసేందుకు లేపాక్షి-3 స్వర్ణగ్రామంలో ఆధార్ సేవలు అందుబాటులోకి ఉన్నాయి. లేపాక్షి పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న స్వర్ణగ్రామం కార్యాలయంలో ఈ సేవలు నిర్వహిస్తున్నారు. ఈ కేంద్రంలో చిన్నపిల్లలకు సూతన ఆధార్ నమోదు, 5 మరియు 15 సంవత్సరాలు నిండిన పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్, ఆధార్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్ తదితర సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రజలు ఆధార్ సంబంధిత పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే సేవలు పొందే అవకాశం కల్పించారు. ఆధార్ ఆపరేటర్ ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఈ అవకాశాన్ని లేపాక్షి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లేపాక్షి-3 స్వర్ణగ్రామ పంచాయతీ కార్యదర్శి కోరారు.గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు. అదే రోజు ఉప సర్పంచి ఎన్నిక కూడా నిర్వహించనున్నారు. సి.కె.దిన్నె, పెండ్లిమర్రి, వల్లూరు, చెన్నూరు, కమలాపురం, చక్రాయపేట, లింగాల, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, వి.ఎన్.పల్లి, వేంపల్లి, వేముల మండలాల్లో ఎన్నికలు జరగనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం 1,984 బ్యాలెట్ పెట్టెలను కేటాయించామని, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఎన్నికల సామగ్రి పంపిణీ, బ్యాలెట్ పెట్టెల భద్రతకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ నాయక్, డి,ఈ,ఈ కృష్ణ జ్యోతి



గుంతకల్ నవంబర్ 17 సీమా వార్త గుంతకల్ నుండి బంటనహళ్ వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను అనంతపురం జిల్లా పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ నాయక్,మరియు డీఈఈ కృష్ణ జ్యోతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా వారు రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని, నాణ్యతా ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రహదారి నిర్మాణంలో వినియోగిస్తున్న మెటీరియల్ నాణ్యతను పరిశీలించి, ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం పనులు జరుగుతున్నాయో లేదో అని ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులలో ఎక్కడా నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత కాంట్రాక్టర్లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.?గడువులోగా రోడ్డు పనులను పూర్తి చేయాలని, ప్రయాణికులకు, స్థానిక గ్రామ ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా నిర్ణీత గడువులోగా రోడ్డు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.?ఈ తనిఖీ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, కాంట్రాక్టర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

22న యువతకు వాలీబాల్ టోర్నమెంట్



పులివెందుల నవంబర్ 16 (సీమ వార్త) యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ నెల 22వ తేదీ ఆదివారం పులివెందుల నియోజకవర్గ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి, మై భారత్ (నెహ్రూ యువ కేంద్ర) సంయుక్త ఆధ్వర్యంలో పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రోడ్డు మార్గంలో ఉన్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి కార్యాలయం సమీపంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు 18 నిండి,29 సంవత్సరాల లోపు వయస్సు గల యువత అర్హులని తెలిపారు. పోటీలకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని, ఆసక్తి గల యువకులు జట్ల వారీగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో వాలీబాల్ పోటీలలో పాల్గొనాలని రాజు కోరారు. పూర్తి వివరాలకు, పేర్ల నమోదు కోసం 9966509364 నంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

సేవా కార్యక్రమాలకు జాతీయ స్థాయి గుర్తింపు.. ప్రకాష్ రెడ్డికి ఘన సన్మానం



ప్రొద్దుటూరు, నవంబర్ 17, (సీమవార్త): సమాజ సేవలో విశేష కృషి చేస్తూ జాతీయ స్థాయిలో పురస్కారం అందుకున్న వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు పోతిరెడ్డి ప్రకాష్ రెడ్డిని కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. అఖిల భారత ఎన్జీవో వెల్ఫేర్ అసోసియేషన్, కెవీఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆల్ ఇండియా కృష్ణ మహేష్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రకాష్ రెడ్డికి జాతీయ సేవా పురస్కారం లభించింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఏ. రాజశేఖర్, పి. ధనసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాష్ రెడ్డి సేవలు కళాశాలకే కాకుండా యోగివేమన విశ్వవిద్యాలయానికి కూడా జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చాయని కొనియాడారు. ఆయన చేపట్టే సేవా కార్యక్రమాలకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని, సమాజ సేవలో నాన్ టీచింగ్ సిబ్బంది కూడా భాగస్వాములవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆర్. ప్రదీప్ కుమార్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ దీపా లక్ష్మి ప్రకాష్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తన సేవా కార్యక్రమాలకు సహకరిస్తూ, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తున్న పాత్రికేయ సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు.. 19 మందికి అద్దాలు అవసరమని గుర్తింపు



ప్రొద్దుటూరు, నవంబర్ 17 (సీమవార్త): జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రెండో వార్డు మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు తేజా 296 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 19 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించి తదుపరి పరీక్షలు, అద్దాల కోసం సిఫార్సు చేశారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు తేజా మాట్లాడుతూ సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అనే నానుడి ప్రకారం కళ్లను ఆరోగ్యంగా కాపాడుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. కంటి చూపు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కంటి ఆరోగ్య పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, సీఓఎం వి.సుబ్బారెడ్డి, హెల్త్ సెక్రటరీ రెబక, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల్లో విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాలే ప్రధాన వేదికలు



రాజుపాలెం, నవంబర్ 17, (సీమవార్త): ప్రజల్లో పఠనాసక్తిని పెంపొందించి సమాజ అభ్యున్నతికి గ్రంథాలయాలు విశేషంగా దోహదపడుతున్నాయని రాజుపాలెం ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడు రెడ్డి పేర్కొన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రాజుపాలెం శాఖా గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించిన నాలుగో రోజు కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యమకారుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమకారుల కృషి సమాజంలో విజ్ఞాన వ్యాప్తికి, ప్రజల్లో చైతన్యం పెంపొందించడానికి ఎంతగానో తోడ్పడిందన్నారు. గ్రంథాలయాలు పుస్తక పఠనానికే పరిమితం కాకుండా ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే విజ్ఞాన కేంద్రాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డిజిటల్ అసిస్టెంట్ అశోక్, వెల్ఫేర్ అసిస్టెంట్ వంశీకృష్ణ, గ్రంథాలయ అధికారి ప్రతాపుడు, పాఠకులు పాల్గొన్నారు.

కల్లూహోల్ సర్పంచ్ అభ్యర్థిగా కాకుల వన్నూరుస్వామి నామినేషన్ దాఖలు

బొమ్మనహాల్, నవంబర్ 17 (సీమ వార్త): బొమ్మనహాల్ మండలంలోని కల్లూహోల్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాకుల వన్నూరుస్వామి మూడో రోజు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తన అభిమానులు, కార్యకర్తలు, అనుచరులతో కలిసి నామినేషన్ కేంద్రానికి చేరుకున్న కాకుల వన్నూరుస్వామి ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు మద్దతుగా పలువురు నాయకులు, కార్యకర్తలు హాజరై ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో బీమన్నగారి ఎర్రిస్వామి, కే. వన్నూరుస్వామి, కందేపల్లి రమేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు, ఎం. లోకేష్, దేవారింటి నాగరాజు, కాకుల బసవరాజు, మీసాల తిమ్మప్ప, అయ్యప్పగారి వన్నూరుస్వామి, గోవిందు, శేషప్పగారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం, జీవితానికి సరైన దిశ

: చదువుల బాబు



ప్రొద్దుటూరు, నవంబర్ 17, (సీమవార్త): గ్రంథాలయాలు ఎందరో మహానుభావులు, మేధావుల జ్ఞాన సంపదకు నిలయాలని కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కార గ్రహీత డి.కె. చదువులబాబు అన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 'గ్రంథాలయాలు ప్రాముఖ్యత' అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత గజ్జల వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చదువులబాబు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, గురువులు, స్నేహితుల ద్వారా లభించని విజ్ఞానాన్ని సైతం పుస్తకాల ద్వారా పొందవచ్చన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు పఠన అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. సభాధ్యక్షుడు గజ్జల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పుస్తకాలు జీవిత లక్ష్యాలను నిర్దేశించుకోవడంతో పాటు మంచి విలువలతో జీవించేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కవయిత్రి దుర్గా భవాని, కవులు కాశీవరపు వెంకటసుబ్బయ్య, పల్లా రామారావు, కొత్తపల్లి శీను, పల్లా కృష్ణ, చాడా మునిశేఖరరెడ్డి గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరిస్తూ కవితలు వినిపించారు. అనంతరం కవులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి తిరుపతమ్మ, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల నామినేషన్ల వేళ శాంతిభద్రతల ఉల్లంఘనకు తావులేదు



కడప, నవంబర్ 17, (సీమవార్త): గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ ప్రత్యేక ఆంక్షలు అమలు చేస్తోందని కడప సబ్ డివిజనల్ పోలీస్ అధికారి భవానీ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో కడప సబ్ డివిజన్ పరిధిలోని సి.కె.దిన్నె, చెన్నూరు, వల్లూరు, పెండ్లిమర్రి, కమలాపురం, వి.ఎన్.పల్లి మండలాల ఆరు క్లస్టర్లలో ఈ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఇద్దరు ప్రతిపాదకులకు మాత్రమే కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, మిగిలిన వారు కేంద్రాల వద్ద గుమిగూడరాదని సూచించారు. ర్యాలీలు, ఊరేగింపులు, బలప్రదర్శనలు, సభలు నిర్వహించడం, అనుమతి లేకుండా ధ్వని పరికరాలు వినియోగించడం, బాణసంచా కాల్చడం, రెచ్చగొట్టే నినాదాలు చేయడం నిషేధమని స్పష్టం చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే చర్యలకు కూడా పాల్పడరాదన్నారు. సెక్షన్ 30 పోలీసు చట్టం, సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ కింద ఆంక్షలు అమలులో ఉన్నాయని, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ నాయకులు, అభ్యర్థులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని భవానీ కోరారు.

ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై నిరంతర నిఘా ఉంచాలి



రాజుపాలెం, నవంబర్ 17, (సీమవార్త): ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి శాఖ అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎంపీడీవో జి. సురేష్ బాబు సూచించారు. మంగళవారం రాజుపాలెం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షించాలని, రాజకీయ పార్టీల ప్రచార బ్యానర్లు, ప్లెక్సీలు, పోస్టర్లు, గోడ రాతలను నిబంధనల మేరకు తొలగించాలని తెలిపారు. ఎన్నికల ఉల్లంఘనలకు సంబంధించి ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రభుత్వ వాహనాలు, సిబ్బంది, ఇతర వనరులను ఎన్నికల ప్రచారానికి వినియోగించకుండా చూడాలని, అభివృద్ధి పనులు, నిధుల విడుదల, ఆర్థిక సహాయాలు, శంకుస్థాపనల విషయంలో ఎన్నికల నియమావళిని పాటించాలని స్పష్టం చేశారు. తహశీల్దార్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు తమ పరిధిలో నియమావళి అమలును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఏఎస్ఐ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రచార సభలు, ఊరేగింపులు, లౌడ్ స్పీకర్ల వినియోగానికి ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరించడం వంటి ఘటనలు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనము, సెమినార్లు

చిలమత్తూరు నవంబర్ 17 సీమ వార్త శాఖా గ్రాంథాలయము చిలమత్తూరు నందు 59 వ జాతీయ గ్రాంథాలయ వారోత్సవాలలొ భాగంగా 17-11-2026 వ తేదీన కవి సమ్మేళనమును ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పుస్తక పఠనం యొక్క ప్రముఖ్యత గ్రాంథాలయల పాత్ర గురించి మహ కవుల గురించి తెలుపుతూ వారి కృషిని కొనియాడారు అనంతరం విధ్యార్థులు గ్రాంథాలయములను సందర్శించి విజ్ఞాన సమాపార్జన చేయాలని సుచించారు ఈకార్యక్రమంలో ప్రైవేట్ టీచర్ శ్రీనివాసులు. నరేంద. గంగాధర్. గ్రాంథాలయదికారి,పాఠశాల విధ్యార్థులు మరియు గ్రాంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

డిసెంబర్ 1 నుండి ఢిల్లీని ముట్టడిద్దాం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

సిఐటీయు పిలుపు.



ధర్మవరం రూరల్ నవంబర్ 17 సీమ వార్త : డిసెంబర్ ఒకటవ తేదీ నుండి మూడవ తేదీ వరకు చలో ఢిల్లీని ముట్టడిద్దాం అనే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటీయు నాయకులు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి,కార్మికులకు కనీస వేతనం 42 వేల రూపాయలు చెల్లించాలి అని,కార్మికుల హక్కుల సాధన కోసం డిసెంబర్ ఒకటో తేదీ నుండి మూడో తేదీ వరకు సిఐటీయు ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో నిర్వహించనున్న కార్మికుల మహా ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ,స్థానిక సిఐటీయు కార్యాలయం వద్ద ఢిల్లీ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్,సిఐటీయు మండల కో కన్వీనర్ ఎస్,రఫీ, అంగన్వాడి రంగం జిల్లా నాయకులు ఎస్, సరస్వతి, డి,చంద్రకళ, ప్రాజెక్ట్ నాయకులు దినా, అరుణ, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేకల బాబు, బి, నాగరాజు, కోశాధికారి ఎం, నాగభూషణ, మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడేందుకు నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం 42 వేల రూపాయలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలి. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. ఎస్ ఐ ఆర్ ప్రక్రియని రద్దు చేయాలని. కార్మికులందరికీ ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ. ఈ ప్రధాన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 1 ,2, 3 తేదీలలో, ఢిల్లీలో జరిగే ముట్టడి కార్యక్రమంలో కార్మికులు, ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు, పెద్దక్క, ఓబులప్ప, సూరి, ముత్యాలప్ప, రమేష్, మారుతి, నారమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పూర్తి మద్దతుతో సర్పంచి అభ్యర్థిగా ఇరువురు నామినేషన్ దాఖలు.



చెన్నేకొత్తపల్లి నవంబర్ 18 (సీమ వార్త) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సందడి నెలకొంది. సర్పంచి పదవిని కైవసం చేసుకునే లక్ష్యంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) పూర్తి మద్దతుతో చెన్నేకొత్తపల్లి గ్రామ పంచాయతి సర్పంచి అభ్యర్థి స్థానానికి చెన్నేకొత్తపల్లి కి చెందిన బొగ్గు అక్కులప్ప, అలాగే ఆయన సతీమణి బొగ్గు రాయమ్మ లు అలాగే న్యామద్దెల గ్రామానికి స్థానానికి చెందిన ఒక్కరూ నామినేషన్ పత్రాలను మంగళవారం దాఖలు చేశారు. వైఎస్ఆర్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మద్దతుతో అభ్యర్థి లు నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. గ్రామాలలో పార్టీ బలాబలాలను చాటుతూ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు. గ్రామ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతామని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతో సర్పంచి స్థానాన్ని గెలుచుకుంటామనే ధీమాను వైసీపీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికల పోరు మరింత ఆసక్తికరంగా మారుతోంది.అని ఆయా గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల ప్రజలు చర్చించి కుంటున్నారు.

సుబ్బారావుపేట సర్పంచ్ బరిలో టీడీపీ అభ్యర్థి తుమ్మల చిన్న గంగప్ప



ధర్మవరం రూరల్ నవంబర్ 17 సీమ వార్త : ధర్మవరం మండలం సుబ్బారావుపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో టీడీపీ బలపరిచిన అభ్యర్థిగా తుమ్మల చిన్న గంగప్ప నిలిచారు. గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఆయన సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.దాదాపు 20 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన తుమ్మల చిన్న గంగప్ప ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ ఎన్నికల బరిలో నిలవడం స్థానికంగా ఆసక్తికరంగా మారింది.ఈ సందర్భంగా తుమ్మల చిన్న గంగప్ప మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్‌గా ఎన్నికైతే సుబ్బారావుపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానన్నారు.ముఖ్యంగా తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం, ప్రతి వీధిలో వీధి దీపాలు ఏర్పాటు చేయడం, పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచడం, మురుగునీటి కాలువల నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి కేవలం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరినీ కలుపుకొని ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు.సుబ్బారావుపేట గ్రామ ప్రజలు తనపై విశ్వాసం ఉంచి, అమూల్యమైన ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తుమ్మల చిన్న గంగప్ప ఓటర్లను అభ్యర్థించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన జడ్పీ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని వర్షిని...

హెడ్మాస్టర్ సుమన



ధర్మవరం రూరల్ నవంబర్ 17 సీమ వార్త : రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని వర్షిని సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందని హెడ్మాస్టర్ సుమన, కోచ్ ఇనాయత్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ70 వ ఎస్ జి ఎఫ్ 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించినటువంటి అండర్ 19 బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలు పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో నిర్వహించినటువంటి అండర్ 19 బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలు జరిగిందన్నారు.ఈ పోటీలలో ధర్మవరం జీవి ఈ జెడ్పి జిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నటువంటి వి. వర్షిని అండర్ 19 మైనస్ 48 కేజీ విభాగంలో పాల్గొని ఫైనల్ వరకు పోరాడి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది అని తెలిపారు. ఈ క్రీడాకారుని స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు అయినటువంటి హెచ్.ఎం సుమనా పూర్తి సహాయ సహకారాలతో ఈరోజు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.మన స్కూలుకి మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని అలానే చదువుతోపాటు క్రీడల్లో కూడా మరింత ఉత్సాహంతో పాల్గొని ఇంకా మరెన్నో మెడల్స్ సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుమన తోపాటు పిడి స్వరూప కోచ్ ఇనాయత్ భాష కే. అర్చన సంతోషం వ్యక్తం చేశారు.

ఎగ్జిబిషన్ వేలం నిబంధనలు అమలు చేయడంలో అధికారుల వైఫల్యం

: పాతకోట బంగారు మునిరెడ్డి



ప్రొద్దుటూరు, నవంబర్ 17, (సీమవార్త): ఎగ్జిబిషన్ నిర్వహణకు సంబంధించి మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయాన్ని వసూలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రూ.2.15 కోట్లకు ఎగ్జిబిషన్ వేలం దక్కించుకున్న నిర్వాహకులు ఇంకా రూ.1.65 లక్షలు చెల్లించాల్సి ఉన్నా, ఆ మొత్తాన్ని రాబట్టడంలో అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. గెజిట్ నిబంధనల ప్రకారం వేలంలో అధిక పాటదారుడు ఐదు రోజుల్లోపు పూర్తి నగదు చెల్లించిన తర్వాతే ఎగ్జిబిషన్ నిర్వహణకు అనుమతి ఇవ్వాల్సి ఉండగా, నిబంధనలను పక్కనపెట్టి కమిషనర్ అనుమతులు జారీ చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా అఫిడవిట్లు స్వీకరించడంపై ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీకి రావాల్సిన బకాయిల విషయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఎగ్జిబిషన్ ఆదాయం, మున్సిపల్ స్థలాల వ్యవహారాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు. గతంలో మూడు ఎగ్జిబిషన్లకు సంబంధించిన బకాయిలు కూడా చెల్లించలేదని ఆరోపించారు. కమిషనర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి పూర్తి బకాయిలను వసూలు చేయాలని, ఈ వ్యవహారంలో ఎలాంటి అక్రమాలకు తావులేదని నిరూపించుకోవాలని పాతకోట బంగారు మునిరెడ్డి డిమాండ్ చేశారు.

ఎగ్జిబిషన్ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి

: జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు, నవంబర్ 17, (సీమవార్త): మున్సిపాలిటీకి రావాల్సిన ఎగ్జిబిషన్ ఆదాయాన్ని పూర్తిగా వసూలు చేయకుండా నిర్వాహకులకు వెసులుబాటు కల్పించేలా మున్సిపల్ కమిషనర్ వ్యవహరిస్తున్నారని టీడీపీ మాజీ ఇంచార్జ్ జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎగ్జిబిషన్ నిర్వహణకు సంబంధించి గెజిట్ నిబంధనలను పక్కనపెట్టి తీసుకుంటున్న నిర్ణయాలు అనేక సందేహాలకు తావిస్తున్నాయని అన్నారు. వేలం నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన బకాయిలను వసూలు చేయకుండా, రూ.100 బాండ్ పేపర్‌పై అఫిడవిట్లు స్వీకరించి నిర్వాహకులకు గడువు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో విడతల వారీగా చెల్లింపులకు అవకాశం లేదని చెప్పిన కమిషనర్ ఇప్పుడు అందుకు రాచమల్లు కుటుంబంతో కమిషనర్‌కు ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు. ఎగ్జిబిషన్ సామగ్రి విలువ రూ.90 లక్షలు మాత్రమే ఉండగా, దానిని రూ.3 కోట్లుగా చూపించాలని కమిషనర్ లేఖ రాయడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. పాన్ కార్డు లేని వ్యక్తికి టెండర్ ఎలా కేటాయించారని ప్రశ్నిస్తూ, ఈ వ్యవహారంపై ఏసీబీ, ఆదాయపు పన్ను శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. నూతన మున్సిపల్ చైర్మన్ నంద్యాల రాఘవరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మున్సిపాలిటీకి రావాల్సిన బకాయిలను రాబట్టాలని కోరారు. ఎగ్జిబిషన్ ప్రాంగణంలోని సామగ్రిని తరలించేందుకు అనుమతిస్తే దానికి కమిషనరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బకాయిల వసూళ్లలో జాప్యం జరిగితే ఉన్నతాధికారులను ఆశ్రయించి చట్టపరమైన చర్యలకు ముందుకెళ్తామని స్పష్టం చేశారు. మీడియాపై వాట్సాప్ ద్వారా అసత్య ప్రచారాలు చేస్తే సహించబోమని జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

పూజారి శ్రీహరి ఆధ్వర్యంలో శ్రీరామ భక్తాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



గుంతకల్ నవంబర్ 17 సీమా వార్త అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం, స్థానిక భాగ్యనగర్ లో ఉన్న శ్రీరామ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం మంగళవారం రోజున,పూజారి శ్రీహరి ఆధ్వర్యంలో, వేకువజామున నాలుగున్నర గంటలకు స్వామి వారి మూలవిరాట్ కు పంచామృతాభిషేకాలు నిర్వహించి, అనంతరం తమలపాకు అర్చన, సింధూరర్చన, చేసి, తదనంతరం, తులసి మాలలు, మరియు వివిధ రకాల పుష్పాలతో, స్వామివారి మూలవిరాట్ ను అలంకరించారు,ఈ సందర్భంగా పూజారి శ్రీహరి మాట్లాడుతూ దేవాలయంలో గల, స్వామివారి మూలవిరాట్ అయిన, శివయ్య స్వామికి, గణపతి స్వామికి, ఆంజనేయ స్వామికి, నిత్యం అభిషేకాలు నిర్వహిస్తుంటామని, ప్రతిరోజు ఉదయం సాయంత్రం, వందల సంఖ్యలో, స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు వస్తుంటారని, మరియు కార్తీక మాసం సందర్భంగా, దీక్ష చేపట్టిన స్వాములు, స్వామివారి దర్శనానికై, దాదాపుగా 50 మంది స్వాములు వస్తుంటారని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, సుఖ సంతోషాలతో జీవించాలని ఆ దేవుణ్ణి మనసారా కోరుకుంటున్నానని తెలియజేశారు.ఈ పూజా కార్యక్రమంలో ఆలయ గురుస్వామి రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ మున్సిపల్ ఆఫీస్ గుంతకల్,లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ అధ్యక్షులు టి జీ సురేష్,సెక్రటరీ గుమ్మనూరు నాగార్జున, ఉపాధ్యక్షులు,రాకెట్ల మస్తాన్, మరియు కుల్లాయి స్వామి,ఆటో సుధా, భక్తాదులు పాల్గొన్నారు.

ప్రజల మధ్యకు ఎమ్మెల్యే.. టీ కొట్టు వద్ద ముచ్చట్లు!

--మార్నింగ్ వాక్‌లో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే

అమిలినేని సురేంద్రబాబు.. సమస్యలపై ఆరా



కళ్యాణదుర్గం, నవంబర్ 17, సీమవార్త : నిత్యం రాజకీయ, అభివృద్ధి కార్యక్రమాలతో బిజీగా ఉండే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మంగళవారం ఉదయం కళ్యాణదుర్గం పట్టణంలో మార్నింగ్ వాక్ చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సర్కిల్‌లోని ఓ టీ కొట్టు వద్ద ఆగి, అక్కడి పట్టణ ప్రజలతో కలిసి టీ తాగుతూ ఆప్యాయంగా ముచ్చటించారు. సాధారణ వ్యక్తిలా ప్రజల మధ్య కూర్చొని టీ తాగిన ఎమ్మెల్యే.. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని పరిస్థితులు, స్థానిక సమస్యలపై ప్రజల అభిప్రాయాలను ఆసక్తిగా విన్నారు. అనంతరం విధుల్లో ఉన్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను పలకరించి, వారి యోగక్షేమాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఆరా తీశారు.ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా ప్రజలతో కలిసిపోయి, వారి సమస్యలను నేరుగా తెలుసుకు నేందుకు ఎమ్మెల్యే చూపిన చొరవ స్థానికులను ఆకట్టుకుంది.ప్రజాప్రతినిధి హోదాను పక్కనపెట్టి సామాన్యులతో కలిసి సరదాగా గడిపిన ఎమ్మెల్యే సురేంద్రబాబు సరళమైన వ్యవహారశైలిపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఎంపీపీ అభ్యర్థిగా పి సోమనాథ్ గౌడ్‌కు మద్దతు కోరుతూ ఎంపీటీసీలతో భేటీ





బొమ్మనహాల్, నవంబర్ 17 (సీమ వార్త): బొమ్మనహాల్ మండల పరిషత్ ఎంపీపీ అభ్యర్థిగా సోమనాథ్ గౌడ్ మండలంలోని ఎంపీటీసీలను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇందులో భాగంగా మంగళవారం తొలుత నేమకల్లు గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం నేమకల్లు ఎంపీటీసీ కే. గంగమ్మ నివాసానికి వెళ్లి ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీపీ అభ్యర్థి సోమనాథ్ గౌడ్ తనకు ఎంపీపీ ఎన్నికల్లో మద్దతు తెలిపి సహకరించాలని కోరారు. దీంతో నేమకల్లు ఎంపీటీసీ కే. గంగమ్మ సోమనాథ్ గౌడ్‌కు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలను కలిసి తనకు మద్దతు కూడగట్టే ప్రయత్నంలో భాగంగా సోమనాథ్ గౌడ్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కే. మల్లన్న, గాలి బసప్ప, బోయ భాస్కర్, వీకే వసంత్ కుమార్, ధనంజయ్ గౌడ్ తదితర నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని సోమనాథ్ గౌడ్‌కు మద్దతు ప్రకటిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

నీలకంఠాపురంలో ఘనంగా గోపాష్టమి వేడుకలు.



మడకశిర నవంబర్ 17 సీమ వార్త మండల పరిధిలోని నీలకంఠాపురం దేవస్థానంలో మంగళవారం గోపాష్టమి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సాయంకాలం దేవస్థానంలో భక్తులచే గోపూజ నిర్వహించారు . గోమాతను పూలతో అలంకరించి, పసుపు కుంకుమలతో పూజించి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు . గోపూజ చేయడం వల్ల ముక్కోటి దేవతలు సంతోషించి, ఇంట్లో సిరిసంపదలు వస్తాయి అని భక్తులు లకు వివరించారు.. ఈ గోపూజలో గ్రామస్తులు ,భక్తులు పాల్గొన్నారు.

నామినేషన్లు వేసే అభ్యర్థికి చట్టబద్ధమైన పోలీసుల రక్షణ కల్పిస్తాం

ధర్మవరం డీఎస్పీ జగన్నాథ్ రాజు

ధర్మవరం రూరల్ నవంబర్ 17 సీమ వార్త : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ప్రతి అభ్యర్థికి పోలీసు శాఖ తరఫున పూర్తి స్థాయిలో చట్టబద్ధమైన రక్షణ కల్పిస్తామని ధర్మవరం సబ్ డివిజనల్ డీఎస్పీ బీవీ జగన్నాథ్ రాజు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని తెలిపారు. ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 15వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. 15,16 తేదీలతో పాటు 17వ తేదీన కూడా పెద్ద సంఖ్యలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తితో అభ్యర్థులు ఉత్సాహంగా నామినేషన్లు సమర్పిస్తున్నారని చెప్పారు.పోలీసు శాఖకు ఎలాంటి రాజకీయ పార్టీ పట్ల ప్రత్యేక అభిమానం కానీ, వివక్ష కానీ ఉండదని డీఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించడం,వారి ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా చట్ట పరిధిలో విధులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఉన్నతాధికారుల సూచనలు, సలహాల మేరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు. నామినేషన్ల ప్రక్రియతో పాటు ఎన్నికలకు సంబంధించిన ప్రతి దశలోనూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎవరైనా అభ్యర్థులు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుని నామినేషన్లు దాఖలు చేసేందుకు ముందుకు వస్తే ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. నామినేషన్లు వేసే సమయంలో ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తున్నా ,అడ్డంకులు సృష్టిస్తున్నా పోలీసు శాఖను నేరుగా సంప్రదించవచ్చని సూచించారు. పోలీసులను సంప్రదించిన అభ్యర్థులకు చట్టబద్ధంగా తగిన రక్షణ కల్పించి,వారు స్వేచ్ఛగా తమ నామినేషన్లు దాఖలు చేసుకునేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్కరి హక్కులను గౌరవిస్తూ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా



నిర్వహించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికీ ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఉందని,ఆ హక్కుకు భంగం కలగకుండా పోలీసు శాఖ పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి పాటుపడే వారికే ఓటు వేయాలి

ఇతరుల చేతుల్లో కీలుబొమ్మలుగా ఉండే నాయకులను ప్రోత్సహించవద్దు

రిజర్వేషన్ల ఆశయాలకు భంగం కలిగించకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి

చెన్నేకొత్తపల్లి నవంబర్ 18 (సీమ వార్త):ఎగ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు ఆచితూచి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెన్నేకొత్తపల్లి మండలంలోని మేధావులు, జ్ఞానులు, విద్యావంతులు, ప్రజాస్వామ్యవాదులు సూచిస్తున్నారు. మన చెన్నేకొత్తపల్లి మండలంలోని 15 గ్రామ పంచాయితీ లలోని సర్పంచుల స్థానానికి ఎన్నికల పోటీలో నిలిచియున్న అభ్యర్థులు నిజముగా గ్రామాల పట్ల, ప్రజల మౌలిక సదుపాయాల పట్ల,అభివృద్ధి పట్ల అవగాహన కలిగియున్నవారు అలాగే గ్రామ పంచాయితీ అభివృద్ధి విషయంలో సొంతంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, పట్టుదల, చిత్త శుద్ధి వున్నవారు ఎన్నికల పోటీలో నిలబడి వున్నారా ? లేదంటే ఇతర రాజకీయ నాయకుల చేతుల్లో ఆట వస్తువులుగా ఎటు తోస్తే అటు వెళ్లి కూర్చునేవారు ఎన్నికల పోటీలో నిలచియున్నారా ? అనే అంశాలను చెన్నేకొత్తపల్లి మండలంలోని 37358 మంది ఓటర్లు ఆలోచించి, గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నిజాయితీగల నాయకులను ఎన్నుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. కేవలం రాజకీయ పార్టీల అండదండలు, కుల సమీకరణాలు, డబ్బు, మద్యం, ప్రలోభాలకు లొంగి ఓటు వేయకుండా అభ్యర్థుల వ్యక్తిత్వం, సేవాభావం, ప్రజల పట్ల ఉన్న బాధ్యతను పరిశీలించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా ఇతర రాజకీయ నాయకుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేని వారిని ప్రోత్సహించడం వల్ల గ్రామ పంచాయతీల అభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు. సర్పంచి పదవి అలంకారప్రాయంగా కాకుండా గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యతాయుతమైన పదవిగా ఉండాలని పేర్కొంటున్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల వెనుక ఉన్న సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం అనే గొప్ప ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరుతున్నారు. రిజర్వేషన్ల ద్వారా అవకాశం పొందిన అభ్యర్థులు ఇతరుల చేతుల్లో నడిచే ప్రతినిధులుగా కాకుండా, తమ వర్గాల హక్కులు, గ్రామ ప్రజల సంక్షేమం కోసం స్వతంత్రంగా పనిచేయాలని సూచిస్తున్నారు. రిజర్వేషన్లు కేవలం పదవులు పొందడానికి మాత్రమే కాదని, అణగారిన వర్గాలకు రాజకీయ అధికారం, ఆత్మగౌరవం, నిర్ణయాధికారం కల్పించడమే వాటి ప్రధాన ఉద్దేశమని గుర్తుచేస్తున్నారు. ఓటు అనేది ఐదేళ్ల భవిష్యత్తును నిర్ణయించే ప్రజాస్వామ్య ఆయుధం. కాబట్టి వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని చెన్నేకొత్తపల్లి మండలంలోని ఓటర్లకు పిలుపునిస్తున్నారు.ఓటు హక్కు ద్వారా మన తల రాతలు మార్చుకునే వజ్రాయుధాన్ని ప్రజలకు ఇచ్చారు. రిజర్వేషన్ల ద్వారా పాలకులుగా మారేవారు.గ్రామాల ప్రజల అవసరాలు, సమస్యలు, అభివృద్ధి, విద్య, వైద్యం, గ్రంథాలయాలు, విజ్ఞానం పట్ల అవగాహన కలిగివుండాలి అని మండల ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటివరకు గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రారంభమైనది మొదలుకొని మన



గ్రామ పంచాయితీలకు అధ్యక్షులుగా ఎవరెవరు కొనసాగారు. ప్రజలు క్షేమం కోసం, గ్రామాల అభివృద్ధికి కృషి చేసియున్నారా? లేదంటే గ్రామ పంచాయితీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చిన నిధులను సొంతానికి ఉపయోగించుకొని అభివృద్ధి పేరుతో నిధులను దుర్వినియోగం చేసి దోచుకొని పబ్బం గడుపుకునే వారికి కాకుండా నిజంగా గ్రామాల ప్రజలకు, గ్రామాల అభివృద్ధికి కృషి చేసేవారికి నిజముగా ప్రజలకు అందుబాటులో వుండి ఈ ఎన్నికల్లో నిలబడిన సర్పంచి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని మండల ప్రజలు ఆశిస్తున్నారు.

మన చరిత్ర సంస్కృతిని కాపాడుకోవాలి

- ప్రిన్సిపల్ శ్రీనివాసులు

పులివెందుల నవంబర్ 16 (సీమ వార్త):విద్యార్థులు మన చరిత్ర, సంస్కృతిని తెలుసుకొని వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పులివెందుల వైయస్ వీఆర్ఏం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. “చరిత్ర తెలుసుకుందాం పదండి” అనే కార్యక్రమానికి ఆయన మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో పులివెందుల పట్టణంలోని అత్యంత పురాణ ప్రసిద్ధి చెందినటువంటి శ్రీ రంగనాథ స్వామి ఆలయ సందర్శనకు విద్యార్థినీలు అధ్యాపకులు కలిసి వచ్చారు .ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ మన చరిత్ర తెలుసుకోవడం వల్ల మనకు ఎన్నో గొప్ప విషయాలు అవగతమవుతాయని ఆయన వెల్లడించారు .అలాగే ప్రపంచంలో మన చరిత్ర సంస్కృతి సాంప్రదాయాలకు ఎంతో గౌరవం ఉందని ముందుగా మనం చుట్టూ ఉన్న చరిత్రను తెలుసుకోవడం ప్రతి విద్యార్థిని యొక్క కర్తవ్యం అని ఆయన వివరించారు. మన చరిత్ర సంస్కృతి సంప్రదాయాలు మానవ మనుగడకు, జీవనానికి సోపానాలుగా మారతాయని ఆయన పేర్కొన్నారు. గత చరిత్ర తెలుసుకున్న తర్వాత అందుకు అనుగుణంగా మన భవిష్యత్తును రూపు దిద్దుకునే ప్రణాళికలను కూడా మన రూపొందించుకోవచ్చు అన్నారు. చరిత్రలో దాగిన సైన్స్ పరమైన అనేక విశేషాలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా విద్యార్థులు మరిన్ని మెరుగైన ఆవిష్కరణలు చేసే వీలు ఉంటుందన్నారు. గత చరిత్రలో మన పెద్దలు చేసిన చేపట్టిన నిర్మాణాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను కూడా మనం ప్రస్తుత సమాజ కాలంలో అన్వయించుకుని మరింత మెరుగైన నిర్మాణాలు ఉపకరణాలు తయారు చేసే విధంగా విద్యార్థిని విద్యార్థులు తమ మేధస్సును పెంపొందించుకోవాలని తెలియజేశారు. చరిత్ర ద్వారా మనకు విజ్ఞానం, ఆలోచనా సరళి, మన పూర్వీకుల నైపుణ్యాలు మనం అధ్యయనం చేయడంతో పాటు వాటిని వినియోగించి మాన జీవితాన్ని మరింత ఉన్నత స్థితికి తీసుకొచ్చేందుకు కృషి చేయవచ్చని వివరించారు. ఈ నేపథ్యంలో



పులివెందులలో నెలకొన్న శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయ చరిత్ర విశేషాలను సీనియర్ జర్నలిస్టు, రచయిత అల్లం రంగనాయకులు రాయల్ విద్యార్థినీ , అధ్యాపకులకు వివరించారు. అంతకు మునుపు ఆలయ ప్రధాన అర్చకులు తలముడిపి వెంకట నవీన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశేషాలను విద్యార్థుల బృందం అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమాలలో సంస్కృత లెక్చరర్ డాక్టర్ వై నాగేంద్రమ్మ ,తెలుగు లెక్చరర్ సునీత, చరిత్ర అధ్యాపకులు రామచంద్రారెడ్డి, సివిక్స్ లెక్చరర్ జయశ్రీ విద్యార్థినీలు పాల్గొన్నారు.

59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కవి సమ్మేళనము, సెమినార్లు

చిలమత్తూరు నవంబర్ 17 సీమ వార్త శాఖా గ్రాంథాలయము చిలమత్తూరు నందు 59 వ జాతీయ గ్రాంథాలయ వారోత్సవాలలో భాగంగా 17-11-2026 వ తేదీన కవి సమ్మేళనమును ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పుస్తక పఠనం యొక్క ప్రముఖ్యత గ్రాంథాలయల పాత్ర గురించి మహ కవుల గురించి తెలుపుతూ వారి కృషిని కొనియాడారు అనంతరం విధ్యార్థులు గ్రాంథాలయములను సందర్శించి విజ్ఞాన సమాపార్జన చేయాలని సుచించారు ఈకార్యక్రమంలో ప్రైవేట్ టీచర్ శ్రీనివాసులు. నరేంద. గంగాధర్.



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పులివెందుల నవంబర్ 16 (సీమ వార్త): పులివెందుల పట్టణ పరిధిలోని అహోబిలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని లైబ్రేరియన్ కృష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నేర్చుకోవడానికి చదవండి- నాయకత్వం వహించడానికి నేర్చుకోండి అంశంపై వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేశారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున విజేతలకు బహుమతులను అందజేస్తామని కృష్ణ కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శ్రీనివాసుల రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



చక్కటి కంటి చూపుతోనే చక్కటి విద్య సాధ్యమవుతుంది..

రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు



ధర్మవరం నవంబర్ 17 సీమ వార్త : చక్కటి కంటిచూపుతోనే చక్కటి విద్య సాధ్యమవుతుందని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు జాతీయ హస్వదృష్టి వారోత్సవాలు గూర్చి ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జాతీయ హస్వదృష్టి దృష్టి వారోత్సవాలు నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ హస్వదృష్టి ఒక విధమైన దృష్టిలోపము అని, ఈ లోకము ఉన్నవారికి దూరపు వస్తువులు స్పష్టంగా కనిపించవు అని తెలిపారు. దృష్టిలోపాలకు ముఖ్యమైన కారణం పుట్టుకతో వచ్చే కంటి పరిమాణము, ఈ మధ్యకాలంలో టీవీ, సెల్ ఫోను ఎక్కువగా ఉపయోగించడం వల్ల దృష్టిలోపములు పెరిగిపోతున్నావని తెలిపారు. నిజంగా దృష్టిలోపములు పుట్టుకతోనే వచ్చి పాఠశాలకు వెళ్లే వయసులో గుర్తించబడతాయని తెలిపారు. కుటుంబంలోని పిల్లలు ఇంట్లో టీవీ దగ్గర కూర్చోవడం, పుస్తకాలను కంటికి దగ్గరగా పెట్టుకొని చదవడం, తరగతిగదిలో బోడుపై వ్రాసిన అక్షరాలు గుర్తించలేకపోవడం వలన చదువులో వెనకంజలో ఉంటారని తెలిపారు. కావున తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పై లక్షణాలున్న విద్యార్థులను గుర్తించి కంటి డాక్టర్ దగ్గరికి వెళ్లి పరీక్ష చేయించుకుని, కంటిని కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం వైద్య చికిత్సలు అనంతరం కంటి అద్దాలు వాడాలని తెలిపారు.

ఘనంగా గ్రంథాలయంలో కవి సమ్మేళన కార్యక్రమం..

గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి



ధర్మవరం నవంబర్ 17 సీమ వార్త : పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రంథాలయంలో కవి సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేకే రవీంద్ర, టీటీడీ ధర్మచార్యులు వెంకటేశులు, ప్రముఖ కవి ప్రపుల్ల చంద్ర విచ్చేశారు. అంతేకాకుండా హరిప్రసాద్ కవుల గురించి సభను ఏర్పాటు చేశారు. అనంతరం సెమినార్లు కూడా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాచీన కవులు నన్నయ, తిక్కన ,పోతన వంటి వారు కాగా ఆధునిక కవులలో జాషువా శ్రీ శ్రీ వంటి వారు ఉన్నారు అని వారు తెలిపారు. ప్రతి ఒక్కరిని తెలుగు కవిత్వం మీద సాహిత్యం మీద మక్కువ పెంచుకోవాలని వారు తెలియజేశారు. గ్రంథాలయాలు గూర్చి పద్యము, కవిత ద్వారా విద్యార్థులకు చాలా చక్కగా వివరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్య అతిథులు పలు కవిత్వాలను, పద్యాలను ఆలపించిన వైనం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రాము, శివమ్మ, రమణ నాయక్, గంగాధర్, గణేష్ రెడ్డి, భూమిక, పాఠకులు, 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

తెల్లవారున గురుకులం లో కలకలం..!!

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తులపై నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.విద్యార్థినుల ఆరోగ్యం, భద్రతకు విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. విద్యార్థినులకు అవసరమైన వైద్య సేవలు మరియు అన్ని రకాల సహాయ సహకారాలు నిరంతరం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.